పాశ్చాత్య సంస్కృతికి
దూరంగా పల్లెకు
వచ్చిన ఆమెకు
కలిగిన ప్రేమానుభవం?

# మౌనమే నీభాష

డా.ఎస్.
పద్మజ
కథ

బస్సు దిగబోతూ కాలు నేలపై మోపుతోంటే పాదం కొద్దిగా వణికింది ఆంధ్రావని పై తొలి అడుగు వేసిన అనుభూతి వల్లనేమో బహుశా! ఏమిటో తెలియని స్పందన... ఇరవై ఏళ్ళుగా తాను బొంబేలోనూ ఇలాంటి నేలమీదే నడిచింది. అదే నేల... అదే మట్టి... మరెందుకని గుండె లోతుల్లో ఈ ప్రకంపన?!

బ్యాగు భుజానికి తగిలించుకుని సూట్ కేసు చేతిలోనికి తీసుకుంటూ 'శ్రీకృష్ణదేవ రాయపురం' అన్న బోర్డువంక ఓ క్షణం రెప్పవాల్చకుండా తదేకంగా చూసిందామె. మెల్లగా కదుల్తూ పల్లెవైపు నడకసాగించింది.

చుట్టూ వరిచేలు... అవనిపైని పచ్చదన మంతా ఈ పల్లెసీమలోనే దాగివుందా అన్నట్టుంది.

'తెలుగింటి ఆడపడుచు తెలుగునేలపై తొలిసారి కాలుమోపగా... కాలి అందియల గలగలలకు పుడమితల్లి పులకించగా... నవ్వొచ్చేసిందామెకు — అప్పుడే కవిత్వం కూడా మొదలయ్యేసరికి!

తల్లిదండ్రుల ఉద్యోగరీత్యా బొంబేలో పుట్టి పెరిగిన ఆమెకు ఈ పల్లెసీమ వాతావరణం క్రొత్త! పరధ్యానంగా అడుగులు వేస్తోన్న ఆమె ఆలోచనల్లో... తానిలా ఒంటరిగా తెలుగుగడ్డపై అడుగుపెట్టటానికి దారితీసిన కారణాలు చోటు చేసుకున్నాయి.

బొంబేలో వుంటూ తెలుగు సంస్కృతిని విడవాడి పాశ్చాత్య నాగరికతకు అలవాటు పడ్డారు తన తల్లిదండ్రులు. ఇద్దరూ

అనుబంధంగా మారింది. నిన్నొదిలి నేనుండలేనని ఎప్పుడూ అనుకోలేదామె. నువ్వు లేని ఆలోచనలు నావి కావు అనుకునేంత లేత మనసామెది.

'సరుగుడు చెట్లు స్వర్గంతో మాట్లాడు తున్నాయని అనాడు నేననుకున్నది అమాయకత్వమే కావచ్చు. కానీ, స్వర్గమున్నదే లేదని తెలుసుకోవడమే నాకిప్పుడు నరకమయ్యింది.'


మల్లెపందిరి క్రింద కూర్చుని తదేకంగా 'పడమటి కోయిల పల్లవి'లో నిమగ్నమై వుంటే —

'హలో' తన గుండెను తాకే ఆ పలకరింపుకు తలెత్తి చూసింది పల్లవి.

చేతులు రెండూ వెనక్కు పెట్టుకుని చిలిపికళ్ళతో నవ్వుతూ... ఎదురుగా చరణ్ !

'పడమటి కోయిల పల్లవి' మధురిమల్ని పంచుకునే తోడు ఎదురుగా కనిపించేసరికి ఆనందోద్వేగంతో 'ఈ కవిత చదివావా చరణ్' అంటూ అడగబోయి హఠాత్తుగా ఆగిపోయింది పల్లవి, వెనక్కు పెట్టుకున్న అతని చేతుల్ని చూసి! అతని రెండు చేతులూ ముందుకు రాబోతోంటే "ఏయ్, ఆగు చరణ్. ప్లీజ్!..." కేక వేస్తూ లేవబోయింది. కానీ అప్పటికే ఆలస్యమైంది. హోళీరంగు నింపుకున్న అతని రెండు చేతులూ పొడవుగా సాగి ఆమె చెక్కిళ్ళను తాకాయి. పారిపోవాలనే ఉద్దేశ్యంతో ప్రక్కకు తిరిగింది పల్లవి. అప్పటికే ముఖానికంతా రంగు పులిమిన అతని చేతులు ఆమె కదలికలకు భుజాలమీదుగా క్రిందకు జారాయి.

అసంకల్పితమైన ఈ తాకిడి ఆమె మనసులో తియ్యని కల్లోలం రేపింది. ఆ లేతమనసులో అలజడికి కారణమయ్యింది. నీలిరంగులోనికి మారిన తన ముఖాన్ని చూస్తూ కొంటెగా నవ్వుతున్నాడు చరణ్. చెంపలు నున్నగా మెరిసిపోతున్నాయి. ఇంట్లోకెళ్ళి కాటుక తీసుకొచ్చి ఆ



చెంపలకు పూసెయ్యాలన్న కోరికను అతి బలవంతంగా అణచుకుంది పల్లవి.

బిడియం... కోరికలకు ఆనకట్ట వేస్తూ!

“ఏయ్ పల్లవీ! ఇలా ఎంత బావున్నావో తెలుసా?!” చరణ్ నవ్వుతుంటే చిన్నగా వెక్కిరిస్తూ, మూతిబిగించి మల్లెపందిరి క్రింద కూర్చుండిపోయింది పల్లవి.

“అలకా? తీర్చడానికి మళ్ళీ వస్తాగా. బై” వెళ్ళిపోయాడు చరణ్.

అలాగే ముగ్ధంగా కూర్చుండిపోయింది పల్లవి. ముఖం కడుక్కోవాలని కూడా అనిపించలేదామెకు. ఆ రంగుల్లో ఇంకా అతని స్పర్శను అనుభూతిస్తూ కళ్ళు మూసుకుంది, పై పంటితో క్రింది పెదవి చివరలను నొక్కుతూ!

** ** **

ఆ రోజు, పెరట్లో కూర్చుని కూనిరాగాలు తీస్తూ పువ్వులల్లుకుంటోంటే... అనుకోని అతిథిలా వచ్చి ఆమెకెదురుగా కూర్చుంటూ హఠాత్తుగా అన్నాడతను “ఇక నుంచీ మనం కలవటమంటూ ఉండకూడదు పల్లవీ” అతడేమంటున్నదీ అర్ధం కాలేదామెకు. అలుతున్న సన్నజాజులు ఒళ్ళోకి జారిపోయాయి. ప్రశ్నార్థకంగా చూసిందతనివైపు.

“అవును పల్లవీ, మన స్నేహాన్ని అందరూ వేరే విధంగా అనుకుంటున్నారు”. అందరి అనుమతి తీసుకునా నాతో స్నేహం చేశారు?

ఆమె హృదయం ఆక్రోశిస్తోంది.

నెమ్మదిగా తలెత్తి అతనివైపు చూసింది పల్లవి. నీటిపొరలు క్రమ్ముకున్న ఆమె కన్నుల్లో ఏ భావాల్ని చదివాడో మరి! గొంతు సవరించుకుని స్థిరమైన కంఠంతో చెప్పసాగేడు చరణ్...

“నువ్వో కథ విన్నావా పల్లవీ? వ్యసనాలకు లోనైన వ్యక్తితో, అతనితో గడుపుతున్న వేశ్య చెబుతుంది... తమకడ్డంగా నిలిచిన అతని తల్లిని చంపి ఆమె గుండెను తీసుకుని రమ్మని. మైకంలో వున్న ఆ కొడుకు తల్లిని చంపి గుండెను తీసుకువస్తూ మార్గమధ్యంలో రాయి తగిలి నేలపైబడి బాధతో ‘అమ్మా’ అని విలపిస్తాడు. మట్టిలో పడివున్న ఆ తల్లి గుండె ‘అయ్యో నాయనా, నీ కన్నీరు తుడుచుటకు నాకు చేతులైనా లేవే’ అని బాధపడుతుందట. మాతృప్రేమలో అంతటి ఔదార్యం వుంటుంది పల్లవీ!

నేను పై చదువుల కోసం సిటీలో అడుగుపెట్టకముందే మా అమ్మ నన్ను హెచ్చరించింది — ప్రేమ వివాహాలనే పద్ధతిని తానంగీకరించననీ, అలాంటిదేదైనా జరిగితే తాను మరణించటానిక్కూడా వెనుకాడననీ...”

భిన్నురాలై వింటోంది పల్లవి. తామిద్దరి కులాలూ వేరని తెలుసు. అయితే... అయితే...!!

“చూడు పల్లవీ, నువ్వింకా చిన్న పిల్లవు! నీకేమీ తెలీదు. కులాంతర వివాహాలవల్ల కలిగే పరిణామాలూ, ఎదుర్కోవలసిన సంఘటనలూ ఊహించలేనంత అమాయకత్వం నీది. కవిత్వం వేరు, జీవితం వేరు. కోరి సమస్యల వలయంలోనికి అడుగు



ఉద్యోగస్తులే! వారికి తావాక్కుర్తీ... బాల్యమంతా పుస్తకాల్ని మోయటంలోనే కరిగిపోయింది! తల ప్రక్కకు కూడా త్రిప్పి చూడలేనంత కాంపిటీషన్ చదువులు!! ఇంట్లో కూడా హిందీ, ఇంగ్లీషు తప్ప తెలుగు మాట్లాడని తల్లిదండ్రులు... ఎప్పుడో ఏ సంవత్సరానికో ఓ రెండు రోజులు వచ్చిపోయే నాన్నమ్మ, తాతయ్య — చక్కగా జడ

అల్లుకుని పూలుపెట్టుకోవలసిన సంప్రదాయాన్ని వదిలి 'బాబ్డ్'లో అందముందని భావించే తల్లి, క్లబ్బు కెళ్ళటం, డ్రింక్ చేయటం స్టేటస్‌గా భావించే తండ్రి... ఈ కృత్రిమ వాతావరణంలో ఇమడలేక వచ్చిన రెండ్రోజుల్లోనే తిరిగి పల్లెకు పయనమయ్యే వాళ్ళు నానమ్మ తాతయ్యలు. 'డర్టీ ప్లేసెస్' అంటూ తనవెప్పుడూ పల్లెకు తీసుకెళ్ళరు తల్లిదండ్రులు. తన జీవితమూ ఆ భేషజాల్లోనే గడచిపోయేదేమో బహుశా!

కానీ తాను హైస్కూలులో వుండగా — తమ అపార్ట్‌మెంట్ ఎదురింట్లోకి ఓ ఫ్యామిలీ వచ్చింది. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులు. రిటైరైన అతని తండ్రి భార్యతో పాటు వచ్చి కొడుకు దగ్గరే వుంటున్నాడు. ఆ రిటైర్డ్ తెలుగు పండిట్‌తో కాకతాళీయంగా మొదలైన పరిచయం తనను తెలుగు సంస్కృతివైపు మళ్ళించింది. తెలుగులో ఓ అక్షరమైనా రాని తాను డిగ్రీ పూర్తిచేసుకునే నాటికి తెలుగు సాహిత్యాన్ని కంఠతా పట్టేవరకూ వెళ్ళగలిగింది.

'మమ్మీ' అనే పదం ఎంత అసహజమైందో, 'అమ్మ' అనే పిలుపులో ఎంత మాధుర్యం దాగి వుందో మాష్టారుగారితో పరిచయమయ్యాకే తెలిసింది తనకు.

పురోగమనమంటే అమెరికా, తిరోగమనమంటే ఇండియా అని భావించే తల్లిదండ్రులు యునైటెడ్ స్టేట్స్‌లో ఇంజనీరైన రోహిత్‌తో తన పెళ్ళి నిశ్చయించేశారు. రోహిత్ తల్లిదండ్రులు తమ ఫ్యామిలీ ఫ్రెండ్స్ కావటంతో పెళ్ళికి ముందే రాకపోకలు సాగించేవాడు. పెళ్ళి మరో వారం రోజులుండగా... ఓనాడు డ్రింక్ చేసిన మైకంలో తనను వశపరచుకోబోయాడు రోహిత్! తాను తీవ్రంగా వ్యతిరేకించింది. పెళ్ళికాకముందే 'అన్నీ' జరిగిపోయినా తప్పులేదని భావించే రోహిత్ వాదనను సమర్థించారు తన తల్లిదండ్రులు. తనకు జరగబోయిన అవమానాన్ని పాశ్చాత్య నాగరికత అనే ముసుగులో అతి మామూలుగా కప్పిపుచ్చుతోన్న ఆ కృత్రిమ ప్రపంచానికి దూరంగా... తల్లిదండ్రులతో కూడా చెప్పకుండా ఇలా వచ్చేసింది తాను. తన నిర్ణయం సరైనదో కాదో కాలమే నిర్ణయించాలి!

ఆలోచనల్లోంచి బయటపడి చిన్నగా నిట్టూరుస్తూ చుట్టూ చూసిందామె. చుడీదార్ వేసుకుని బ్యాగు, సూట్‌కేసుల్తో పల్లెవైపు నడుస్తోన్న తన వంక వింతగా చూస్తున్నారు పొలాల్లో పనిచేసుకుంటున్నవాళ్ళు — ఎవరీ క్రొత్తమనిషని కాబోలు...!

మరికొంత దూరం నడవగానే ఓ వాగులాంటిది కనిపించింది దారికడ్డంగా ఎంత లోతుందో తెలీదు. తానెలా దాటగలదు దాన్ని?! ఏం చేయాలో తోచక వాగుకివతలే నిల్చుండిపోయిందామె.

ఎవరో ఒకతను ఇటే వస్తూ కనిపించాడు. బహుశా పాలికెళ్ళుంటాయేమో!

"యాందమ్మా, ఇట్ట వాగుకాడ నించుండవ్? యాడనుండి వస్తుండవ్? ఊరికి కొత్తనా ఏంది...? ఎవుళ్ళింటికెళ్ళాల, పెప్పు. నాను దిగబెడ్త"

వీడియోలో తాను చూసిన పాత తెలుగు సినిమా పరిజ్ఞానాన్ని జోడించి అతని భాష ను ఊహించుకుని నవ్వుకుంటూ మరోసారి వాగువంక చూసింది.

తలత్రిప్పి చూసేసరికి ఎదురుగా అత ను... నవ్వుతూ నించున్నాడు!

"ఏవిటండీ మీలో మీరే నవ్వుకుంటు న్నారు? చూస్తుంటే మా పల్లెసీమకు క్రొత్తలా వున్నారు! మీరెక్కడికెళ్ళాలో చెబితే వాగు దాటించి మీ ఇంటికి చేర్చే బాధ్యత నాది, ఏవంటారూ?"

ఎంతో మర్యాదగా సంస్కారవంతంగా అడుగుతోన్న అతనివంక ఆశ్చర్యంగా చూసి ందామె. తన ఆశ్చర్యానికి తానే నవ్వుకుంది మళ్ళీ... ఎంత పల్లె అయితే మాత్రం కాస్తయినా చదువుకున్నవాళ్ళుండరాని!

"ఏంటీ, కారణం చెప్పకుండా నవ్వుకోవ టం మీ హాబీనా?" అంటూ ఆమె చేతిలోని సూట్‌కేసు, బ్యాగు తీసుకున్నాడతను.

ఎక్కడికెళ్ళాలో చెప్పిందామె.

"అరె, మా పరంధామయ్య తాతగారిం టికా? పదండి మరయితే" అంటూ ఓ చేయామెకందించాడు.


కొద్దిగా సంశయిస్తూనే ఆ చేయందుకుని జాగ్రత్తగా వాగు దాటసాగిందామె — తాత య్య ఇతనికెలా తెలుసోననుకుంటూ! పెద్ద గా లోతు లేనట్టుందది. వాగు దాటి కాలు నేలమీద పడగానే గట్టిగా ఊపిరి పీల్చుకుంది .

'కూ... కూ... కూ...' కోయిల కంఠం దాటి వెలువడుతోన్న రాగాలాపన!

తలెత్తి ప్రక్కనే వున్న పెద్ద మామిడి చెట్టు వైపు చూసింది. ఓ కొమ్మ చివర మావి చివుళ్ళు తింటూ మధ్య మధ్య కంఠం విప్పుతోందా కోయిల... తన ప్రియురాలి సాన్నిధ్యాన్ని పొందగోరుతోందేమో మరి!!

"ఏంటలా చూస్తున్నారు. వసంతమాస ం కదా, అందుకే తన ఉనికిని తెలియచేసుకు ంటుందా కోయిల" చెబుతున్నాడతను.

ఎవరు నేర్పారో ఈ కోయిలలకు...



వసంతంలోనే పాడాలని! 'ఎవరు వేశ్వేరమ్మ ఈ కొమ్మకూ... పూలిమ్మనీ రెమ్మ రెమ్మకూ...' ఆలోచిస్తే ప్రకృతిలో ఎంత అద్భుతం దాగి వుందో?!

"అయామ్ చరణ్! మే ఐ నో యువర్ స్వీట్ నేమ్ ప్లీజ్?" ఆమె పరధ్యానాన్ని గమనించి అతనే పరిచయం చేసుకున్నాడు.

'పల్లవి' సమాధానం చెప్పిందామె.

"ఏం చదువుకున్నారు మీరు" ఈసారి తనే ప్రశ్నించింది అతను ఇంగ్లీషు ఉపయోగించటం చూసి.

"అగ్రికల్చరల్ ఎమ్మెస్సీ" చెప్పాడు చరణ్.

అప్పుడు చూపిందతన్ని పరిశీలనగా... తెల్లని లాల్చీ, పంచెకట్టులో వున్నా ఆ ముఖంలో, నడకలో హుందాతనం ఉట్టిపడుతుంది.

"మీరూ నాలాగే ఎవరింటికైనా చుట్టపు చూపుగా వచ్చారా?" సందేహనివృత్తి కోసం అడిగింది అతని పంచెకట్టు కాదని చెబుతోన్నా.

"భలేవాళ్ళే మీరు, చదువుకున్న వాళ్ళు పల్లెల్లో ఉండకూడదా? నేనిక్కడే వ్యవసాయం చేసుకుంటున్నాను" క్షణం ఆగి మళ్ళీ కొనసాగించాడు చరణ్.

"రాయలసీమ అంటే రత్నాలసీమ అనేవారట ఆ రోజుల్లో. ఆనాటి కోటలతోపాటు ఆ మాట కూడా బీటలు వారిపోయింది. ప్రస్తుతం రాయలసీమ అంటే రాళ్ళసీమ అంటున్నారు మన తరం వాళ్ళు. ఎవరైనా ఒకప్పటి వైభోగాన్ని గుర్తు చేయబోతే, 'మా తాతలు నేతులు తాగారు, మా మూతులు వాసన చూడండి' అనే సామెతను గుర్తుచేసి ఎగతాళి చేసేవాళ్ళనూ చూశాను నేను. ఆనాటి వైభోగాన్ని మళ్ళీ ప్రతిబింబింపచేసే బాధ్యత మన తరం వాళ్ళదేనన్న నా అభిప్రాయాన్ని ప్రోత్సహించేవాళ్ళు నా ఫ్రెండ్స్! అందుకే అగ్రికల్చర్ బీఎస్సీ చదివేప్పుడే నిర్ణయించుకున్నాను. నేను పల్లెలోనే వ్యవసాయం మొదలు పెట్టాలని. ఆ తరువాత ఎమ్మెస్సీ కూడా పూర్తిచేసి నా జన్మస్థలమైన ఈ పల్లెకు వచ్చేశాను. నాలుగేళ్ళ క్రితం నేను అడుగుపెట్టినపుడు వున్న పల్లెకూ, ఇప్పుడు మీరు చూస్తున్న ఈ పల్లెకూ చాలా తేడా వుంది. ఈ పల్లె ప్రజల్లో కష్టపడే తత్వమూ, నిజాయితీ ఎంత వుందో, అమాయకత్వమూ, తెలియనితనమూ అంతే వుంది! వేసిన పంట నుండి కనీసం తమ అవసరాలమేరకైనా దిగుమతి లభించాలని ఎంతో కష్టపడేవాళ్ళు. కానీ వాళ్ళకొచ్చే రాబడి సంవత్సరకాలపు తమ కుటుంబ ఖర్చులకూ, మళ్ళీ క్రొత్త పంట వేసుకోవటానికి అవసరమయ్యే ఖర్చులకూ సరిగ్గా సరిపోయేది కాదు. అంత కష్టపడ్డా ఫలితం దక్కలేదన్న దిగులు, నిరాశ ప్రతిరైతు కళ్ళల్లోనూ తాండవించేది. కానీ నా చదువు నాకిచ్చిన విజ్ఞానంతో ఏ నేల ఏ పంటకు సరిపోతుందో, ఏకాలంలో ఏ పంట పండించాలో పల్లె ప్రజలకు వివరించటంతో పాటు వ్యవసాయ రంగంలోని ఆధునిక పద్ధతుల్ని కూడా ప్రవేశపెట్టాను. మొదట్లో 'పట్నం దొరలకేం తెల్సు వ్యవసాయం గురించ'ని అందరూ కొట్టిపారేసినా, నా పొలంలో నేనవలంబిస్తున్న పద్ధతుల్నీ, ఏడాది

చివర నా రాబడినీ చూశాక అందరూ నా మాట ప్రకారమే నడుస్తున్నారు. రాయలసీమ మాట నాకు తెలియదు కానీ ఇప్పుడు మా పల్లెసీమ మాత్రం రత్నాలసీమ! అదుగో... వీధి చివరున్న ఇల్లే పరంధామయ్యగారిల్లు''.

ఆసక్తిగా వింటోన్న పల్లవి చివరిమాట విని ఉలిక్కిపడింది.


''ఇక మీరెళ్ళగలరు కదా?... నాకిక్కడ కొంచెం పనుంది వస్తానండీ''. బ్యాగు, సూట్‌కేసు ఆమెకందించి సమాధానం కోసం ఆగకుండా ప్రక్కసందులోకి వెళ్ళిపోయాడు చరణ్.

'నేటి భారతావని కోరుకుంటోన్న ఈ తరం మనిషి చరణ్ గురించి అనుకుంటూ ఇంటివైపు అడుగులు వేసింది పల్లవి. కళ్ళాపి చల్లి తీర్చిదిద్దినట్టు వేసిన చుక్కల ముగ్గు... సగం వరకూ ఎర్రమట్టి పూసిన అరుగుల గోడలు... గుమ్మంవద్ద పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టిన గడప... ఇంటికి ఓ ప్రక్కగా శాఖోపశాఖలుగా చీలిపోయిన వేపచెట్టు... చెట్టు క్రిందుగానున్న నులకమంచం మాత్రం ఖాళీగా కనిపిస్తోంది. తాతయ్య లోపలున్నారేమో బహుశా!

ఇంటికభిముఖంగా నిలబడి అపురూపంగా చూస్తోంది పల్లవి — తాను కోరుకున్న కోవెల కళ్ళ విందుగా కనబడుతోంటే! ముగ్గు చెరిగిపోకుండా జాగ్రత్తగా నడుస్తూ గడపదాటింది. వాలుకుర్చీలో కూర్చున్న పరంధామయ్యగారు అలికిడికి తలెత్తి చూస్తూ 'ఎవరూ?' అంటూ ప్రశ్నించారు.

ఆయన కళ్ళజోడు కోసం వెదుక్కోవటం గమనించి సమాధానం చెప్పకుండా నెమ్మదిగా వెళ్ళి ప్రక్కనున్న బల్లపైని కళ్ళజోడునందించి ఆయనకెదురుగా మోకాళ్ళపై కూర్చుంది పల్లవి.

''ఎవరంటే సమాధానం చెప్పరేం...?'' కళ్ళజోడు పెట్టుకుంటూ ఎదురుగావున్న ఆకారాన్ని పోల్చుకోవటం కోసం కొద్దిగా తలెత్తి క్రిందుగా చూశారాయన.



## విడాకులు

బ్రహ్మయ్య ఓ పోలీస్ అధికారి పర్సు కాజేసి దొరికిపోయాడు. కోర్టులో అంటున్నాడు బ్రహ్మయ్య. 'సర్, నేనే దొంగని. నాకు జైలు శిక్ష వేసి మా ఆవిడ నుంచి విడాకులిప్పేయండి'

'నువ్వు దొంగతనం చేస్తే విడాకులు కూడా ఎందుకు' అడిగాడు జడ్జీ.

'ఆ పర్సులో పైసా లేదండి. మా ఆవిడ ఫోటోలు ఆరడజను రకరకాల ఫోజుల్లో వున్నాయండి' వివరించాడు బ్రహ్మయ్య.

— పద్మావతీదేవి (నిడుబ్రోలు)

ఇంతలో వచ్చిందెవరావన్న ఆత్రంతో వంట గదిలో నుండి బయటకు వచ్చారు పార్వతమ్మగారు. తమ కళ్ళకెదురుగా కనబడుతున్న ఈ బంగారు విధి నిజమేనా లేక తమ భ్రాంతా అన్న సందిగ్ధంలో పడిపోయారా వృద్ధదంపతులు!

ముందుగా తేరుకుంది పరంధామయ్యగారే! "పల్లవీ, నువ్వేనా? నిజంగా... నువ్వేనా తల్లీ??" ఆర్ద్రతతో కంఠనాళం పూడుకుపోతోంటే ఆమె తలమీద చేయివేసి నిమురుతూ అన్నారాయన.

ఆ చిన్ని స్పర్శకే కరిగిపోయిందామె హృదయం... తాతయ్య ఒడిలో తలపెట్టుకుంది కన్నీరాపుకుంటూ!

ఇంతలో తేరుకున్న పార్వతమ్మగారు మనవరాలి ప్రక్కనే కూర్చుంటూ 'ఏమైంది తల్లీ...? ఒక్కదానివే వచ్చావేం, అమ్మా నాన్న ఏరి?'' భుజంపై చేయివేసి లాలనగా అడిగారు.

అంతవరకూ గుండెల్లో దాచుకున్న ఓ నిజం... అగ్నిపర్వతం బ్రద్దలై బయల్పడిన లావాలా బయటకు పొంగింది. మౌనంగా వింటూండి పోయారా దంపతులు. "నేనిలా ఒంటరిగా వచ్చేయటం తప్పంటారా నానమ్మా?'' అడిగింది పల్లవి.

"కాదమ్మా, కానేకాదు. నువ్విలా వచ్చి మంచిపనే చేశావు!'' పాశ్చాత్య నాగరికతల మధ్య పుట్టి పెరిగినా భారతీయ సంస్కృతికింత విలువనిచ్చి గౌరవిస్తోన్న మనవరాలివంక ప్రశంశాపూర్వకంగా చూస్తూ అన్నారు పార్వతమ్మగారు.

"పల్లెదాకా వచ్చావు సరే, ఇల్లెలా కనుక్కున్నావురా'' ఆప్యాయంగా అడుగుతోన్న తాతయ్యతో చరణ్ గురించి చెప్పింది పల్లవి.

"అతనా?... మంచి కుర్రాడూ, తెలివైనవాడు. అంత పెద్ద చదువులు చదివి ఈ పల్లెలో వ్యవసాయం చేస్తుండటం ఆ తల్లిదండ్రులకు సుతారమూ ఇష్టం లేదు. ఏవిటో ఆ మధ్యతరం మనుష్యులు...! ఈరోజు ఈ పల్లె ఇంత భాగ్యసీమగా మారిందంటే ఆ చరణ్ చలవే! సరే... పదతల్లీ, కాళ్ళూ ముఖం కడుక్కుందువుగాని! ఎప్పుడు తిన్నావో ఏంటో?... '' అంటూ పెరటివైపు దారితీసిన పార్వతమ్మగారి వెనకే నడిచింది పల్లవి.

** ** **

'అబ్బ, ఎంత అందంగా వుందీ ప్రకృతి కన్య...!' ఓ చేత్తో ఓణీ అంచుల్ని నడుం చుట్టూ త్రిప్పుకుని, మరోచేత్తో నేలపై జీరాడుతోన్న పట్టుపరికిణీని కొద్దిగా పైకెత్తి పట్టుకుని పొలం గట్టున నడుస్తూ అనుకుంది పల్లవి!

'విన్నలేని నాజూకుతనం ఎక్కడినుండి తెచ్చితివమ్మా నేడు?... ఈ సౌకుమార్యం నీవరువు తెచ్చుకున్నదా లేక నిన్న నాకంటికి కనిపించనిదా?...' ప్రకృతిని పరవశంతో ప్రశ్నిస్తోందామె.

'శీత వేళ రానీయకు రానీయకు శిశిరానికి చోటీయకు చోటీయకు' లీలగా పాట వినిపిస్తోన్నవైపు చూసింది.

ఎవరో వ్యక్తి... కుడి మోచేతిని కళ్ళమీదుగా వుంచుకుని, పొలం ప్రక్కనున్న

వేపచెట్టు క్రింద, నులకమంచం మీద పడుకున్నాడు. అతని ప్రక్కనే వున్న టేప్‌రికార్డర్‌లో నుండి వినిపిస్తోందా పాట!

మంత్రముగ్ధురాలిలా చిన్నగా నడుస్తూ వెళ్ళి చెట్టు క్రిందనున్న ఓ చిన్న అరుగుమీద కూర్చుంది పల్లవి నిశ్శబ్దంగా!

దగ్గరనుండి చూస్తే కానీ తెలిలేదామెకు. .. ఆ వ్యక్తి, చరణ్! మొదటి పరిచయమైన వేళ తరువాత మళ్ళీ ఇప్పుడే అతను కనబడటం!

అతని ఏకాగ్రతకు భంగం కలగకుండా పాటలోని స్వరాన్నీ, సాహిత్యాన్నీ ఆస్వాదిస్తోందామె! పాట... అయిపోగానే మళ్ళీ మొదలవుతోంది. అలా రిపీటవుతూనే వుంది. క్యాసెట్‌కు ఓ వైపంతా అదే పాట... ఎంత ఇష్టపడి చేయించుకున్నాడో మరి?! అదేపాటను చివరిసారిగా వినిపించి ఆగిపోయిందా టేప్‌రికార్డర్.


ఒక ట్రాన్స్‌లో నుండి బయటపడ్డట్టు నెమ్మదిగా లేచి కూర్చున్నాడు చరణ్. ప్రక్కనున్న అరుగుమీద ఒద్దికగా కూర్చుని వున్న పల్లవి వంక ఆశ్చర్యంగా చూశాడతను.

పట్టుపరికిణీ, జాకెట్టు, వోణీ... భుజాల క్రిందుగా జారిన పొట్టేజడలో మల్లెపూలు ... బంగారు గాజుల నడుమ చేతులనిండుగా వేసుకున్న మట్టిగాజులు... చెవులకు వేలాడుతోన్న కమ్మలు, మాటీలు... పాపిట బిళ్ల...

ఇదివరకే ఓసారి పరంధామయ్యగారి మాటల్లో పల్లవి గురించి పూర్తిగా తెలుసుకున్నాడు చరణ్. అంతటి భావుకత్వం వున్న అమ్మాయి తనకెంతో యిష్టమైన అలంకరణలో కనిపించేసరికి హృదయంలో ఏదో తెలియని ప్రకంపన, ఆమె పట్ల దగ్గరితనం చోటుచేసుకున్నాయతనిలో.

"అరె, ఎవరూ బొంబే పిల్లనేనా లేక మరో క్రొత్త అమ్మాయిని చూస్తున్నానా నేను?" అపనమ్మకాన్ని ప్రదర్శిస్తోన్న అతని మాటలకు సిగ్గుగా నవ్వింది పల్లవి.

## తల్లిహక్కు



సాధారణంగా ఏ దరఖాస్తులోనయినా 'తండ్రి' పేరు రాయమంటారు! అన్ని దేశాలలోనే ఇదే పద్ధతి ఉంటుంది! అయితే మనదేశం ఈ విషయంలో ఓ చరిత్ర సృష్టించింది! 'భారతీయ పతిత ఉదార్ సభ' సుప్రీంకోర్టును తల్లిపేరు దరఖాస్తుల్లో ఎందుకు రాయకూడదంటూ ప్రశ్నించటంతో... కోర్టు అందుకు ఒప్పుకుంది. ఇకనుంచి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్కూళ్ళ దరఖాస్తులో పిల్లల తల్లిపేరు గానీ... తండ్రిపేరు గాని రాయవచ్చునంటూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది! మరి తల్లులూ! ఢిల్లీలోనే ఎందుకూ దేశమంతా ఇదే పద్ధతి ఉండాలని డిమాండ్ చెయ్యండి. గెలవటం ఖాయం! ఆల్ ది బెస్ట్.

– జూపిటర్

"ఇలా వుండటం నాకెంతో ఇష్టం. ఈ అలంకరణలో నన్ను నేను చూసుకోవాలని ఐదేళ్ళుగా నేనెంత తపించిపోయానో మీకు తెలీదు" గతాన్ని గుర్తు తెచ్చుకుంటూ చెప్పిందామె.

"అవునూ, ఆ పాట మీకంత యిష్టమా ? అన్నిసార్లు రిపీట్ చేయించారు".

"ఇష్టం కాదండీ. భలే పిచ్చి నాకాపాట ంటే" నవ్వుతూ చెప్పాడతను. "అందులో ఓ చరణం విన్నారా? ఉదయాన కలత నిదర చెదిరిపోవు వేళ... మబ్బులలో ప్రతి తారక మాయమయే వేళ... మువలితనపుటడుగుల సడి ముంగిట వినబడెనా వీట లేదనీ చెప్పించు వీలు కాదనీ పంపించు... గుండెలోతుల్ని స్పృశించే అంతటి భావకవిత్వాన్ని మనకందించిన కృష్ణశాస్త్రికి మనమెప్పుడూ రుణపడివుంటామేమో?!"

మళ్ళీ ఇన్నాళ్ళకు సాహిత్యం గురించి చర్చించే వ్యక్తి తారసపడినందుకు ఎంతో ఆనందించింది పల్లవి. సహజంగానే మితభాషి అయినా అతనిచ్చిన చనువువల్ల ఆమెకు తెలియకుండానే ఆనకట్ట తెగిన ప్రవాహంలా పొంగింది ఆమెలో దాగిన భావుకత్వమంతా!

కృష్ణశాస్త్రి కవిత్వం గురించీ, గాలిబ్ విషాదం గురించీ, ఆత్రేయ పాటల గురించీ, సినారె సాహిత్యం గురించీ, యండమూరి నవలల గురించీ, బాలు ఘంటసాలల వ్యత్యాసం గురించీ, వెన్నెల్లో తాజ్‌మహల్ గురించీ చర్చించుకుంటూ... ఎన్ని గంటలలా గడిపేశారో కూడా తెలీలేదు ఇద్దరికీ!

సంధ్యవేళ నీలినీడలా పరచుకుంటోన్న చిమ్మచీకటిని చూసి కరిగిపోయిన కాలాన్ని గుర్తించారిద్దరూ!

"చూశారా, 'అరుణ కాంచన మేఘమా ఆ కౌగిలిలో ఎగిరెగిరి ఎవరో చీకట్లు ప్రాకిస్తారు' అని కృష్ణశాస్త్రి అన్నట్లు మనిద్దరినీ విడదీయమని ఎవరో చెప్పినట్టుగా ఎలా క్రమ్ముకుంటోందో ఈ చీకటి? పదండి, ఇంటివరకూ తోడొస్తాను" బయలుదేరదీశాడు చరణ్.

ఇంటి గుమ్మం దగ్గర ఆగి అన్నాడతను "ఈ రోజునుండీ మీరు నా బెస్ట్‌ఫ్రెండ్! ఉంటానండీ ఇక గుడ్‌నైట్..." చిరునవ్వుతో తలూపి చెప్పింది పల్లవి 'వెరీ గుడ్‌నైట్'.

గుమ్మం దాటి లోపలికి ఓ అడుగేసి పరంధామయ్యగారితో చెప్పాడు చరణ్ "తాతగారూ! పల్లవికి పొలాలన్నీ చూపించి తీసుకొచ్చేశాను. నేనిక వెళ్తానండీ! ఇప్పటికే అమ్మ నా కోసం ఎదురుచూస్తుంటుంది".

"అలాగే నాయనా, జాగ్రత్తగా వెళ్ళు" పరంధామయ్య గారంటుంటే, ఓ చిన్న టార్చిలైటు తెచ్చిచ్చారు పార్వతమ్మగారు.

"జాగ్రత్త నాయనా, పురుగూ పుట్ట వుంటాయి చూసుకుని నడు" అంటూ!

టార్చిలైటందుకుని నవ్వుతూ వెళ్ళిపోయాడు చరణ్.

** ** **

ఇద్దరి వ్యక్తుల మధ్య అవగాహనంటూ కుదరాలే కానీ, అది స్నేహంగా మారి బలపడటానికి ఎక్కువ సమయమక్కర్లేదు. నెలాళ్ళలో వారిద్దరి మధ్య పరిచయం పెరిగి


పెట్టటం దేనికి చెప్పు?... మన స్నేహం ఇలాగే కొనసాగటం నీ భవిష్యత్తుక్కూడా మంచిది కాదు. ఇలాంటి చరణ్ లు ఎంతోమంది నీకు జీవితంలో ఎదురవుతారు. నన్ను మరచిపో. నా మాటలు నీకిప్పుడు బాధ కల్గించినా వాటి విలువ భవిష్యత్తులో నీకే తెలిసొస్తుంది. సారీ పల్లవీ, వెరీవెరీసారీ... గుడ్‌బై ఫరెవర్...!''

వెళ్ళిపోతున్న అతనివంక నిశ్చేష్టురాలై చూస్తోంది పల్లవి. హృదయమా...! ఎవరిచ్చారే నీకింత ధైర్యాన్ని?! నీ అణువణువులో మా ప్రతిష్ఠించుకుని నువ్వారాధిస్తోన్న రూపమే నిర్దాక్షిణ్యంగా నిన్ను నిరాకరించి వెళ్ళిపోతోంటే... ఇంకా నీ స్పందనలు ఆగిపోవేం? ఇంకా ఏ ఆశలు ఆధారంగా చేసుకుని స్పందిస్తున్నావే ఓ బేలహృదయమా...!

భుజం మీద చేయిపడగానే ఉలిక్కిపడి చూసింది శిలాప్రతిమలా కూర్చున్న పల్లవి. పరంధామయ్యగారు ఓదార్పుగా భుజం తట్టారు. జరిగిన సంభాషణంతా విన్నట్టు ఆయన ముఖకవళికలే చెబుతున్నాయి. ఆయన ప్రక్కనే చెమ్మగిల్లిన కళ్ళతో పార్వతమ్మగారు!

అప్పుడొచ్చి నిలిచింది ఆమె కంటి చివర ఓ కన్నీటి చుక్క. కంటిపాప కరిగిపోతోందా అన్నట్టు జాలువారుతోన్న కన్నీటిని తుడుచుకునే ప్రయత్నం కూడా చేయలేదామె.

''ఈ కులాల అడ్డుగోడల్ని మీరూ సమర్థిస్తున్నారా తాతయ్యా?'' ఆవేదనగా అడిగింది పల్లవి. లేదన్నట్టుగా తలూపారాయన. పరంధామయ్యగారికి తెలుసు... తమ తరం నాటి 'నేను భారతీయుడను, నువ్వు ఆంగ్లేయుడివి' అనే విబేధం ఈ తరంలో 'నేనీ కులం వాడిని, నువ్వా కులం వాడివి' అన్నట్టు ఎంతగా రూపాంతరం చెందిందో?! ఆ కుల విభేధమే ఇప్పుడు తన మనవరాలి మనసునూ బలి తీసుకుంటోంది! తామేమీ చెయ్యలేని నిస్సహాయ స్థితి... మౌనంగా మనవరాలి వంక చూస్తుండిపోయారు



## గొడవ

'మీరు క్లబ్బులో గొడవ పడ్తున్నట్లు రోజూ మీ వారితో తగాదాలాడతారా!' అడిగింది సావిత్రి ముత్యాలమ్మని.

'లేదు... లేదండి'

'అరె... ఇంట్లో గొడవ పెట్టుకోవడం ఆపేసి చాలా కాలమయిందన్న మాట'.

'అవునండీ... ఆయన చనిపోయిన తర్వాత అసలు ఇంట్లో గొడవ పెట్టుకొనే అవకాశమెక్కడండి!' అన్నది ముత్యాలమ్మ నిట్టూరుస్తూ.

– పద్మావతీదేవి (నిడుబ్రోలు)

పరంధామయ్యగారు. ఆయనకు తెలుసు — ఎవరి లాలింపూ ఆ చేత హృదయాన్ని ఓదార్చలేదనీ, చరణ్‌కే అది సాధ్యమనీ!

** ** **

కిటికీ కవతల పందిరికల్లుకుపోయిన మల్లెతీగె చెబుతోంది... బతుకుబాటలో ఆలంబన ఎంత అవసరమో?! గోడ ప్రక్కనున్న గులాబీ విషయం తెలిసి గుంభానంగా నవ్వుకుంటోంది. ఇంటికావల తుప్పల్లో పెరిగిన ఓ గడ్డిపువ్వు మాత్రం జాలిగా చూస్తోంది నావంక!

నిర్వేదంగా నవ్వుకుంది పల్లవి.

అవును మరి, నిరాదరణలోని విషాదం అందరూ అపురూపంగా అందుకునే గులాబీకేం తెలుస్తుంది? ఎవరి గుర్తింపుకూ నోచుకోక నిరర్థకంగా వడలిపోయే గడ్డిపువ్వుకు తెలుస్తుంది కానీ!!

గాలిబ్ ప్రేమ గీతం గుర్తొచ్చిందామెకు.

'నిన్ను ప్రేమించుటాటనుకొన్నదేమో నా యెడద, ఇప్పుడిటు వలపోయదొడగె'.

ప్రేమంటే... నిజంగా ఆటేనా చరణ్? భారతీయ సంస్కృతిని గౌరవించని వ్యక్తి వద్దనుకుని నేనింత దూరం వస్తే — కట్టుబాట్ల ముసుగులో కులాల అడ్డుగోడల్ని కూల్చలేని నీ చేతతనం నన్నొంటరిగా బతకమని శపిస్తోంది!

'అమాయకత్వం ప్రాతిపదికగా పెళ్ళికోసం అమ్మాయిలు ప్రేమిస్తారు. వెరైటీ ప్రాతిపదికగా స్నేహం కోసం అబ్బాయిలు ప్రేమిస్తారు'. ఈ యండమూరి కొటేషన్ నావైపు నుండి ఎంత నిజమో నాకు తెలుసు. కానీ నీవైపు నుండి ఎంత నిజమో మాత్రం నాకు తెలీదు.

అవును... నేన్నిన్ను ప్రేమిస్తున్నాను. హృదయఫలకంపై నీ రూపాన్ని ప్రతిష్టించుకుని నిన్నే ధ్యానిస్తున్నాను. పెళ్ళంటూ జరిగితే అది నీతోనే అనుకుంటున్నాను. కానీ నువ్వంటావు!... నామీద నీకలాంటి అభిప్రాయం లేదనీ, నేనంటే స్నేహమేననీ. .. కేవలం స్నేహభావమేననీ! (నిజంగా నిజమేనా?!)

ఏవిటో... ప్రేమంటే వన్‌వే కాదని తెలుసుకోలేక నేనే చాలాదూరం ప్రయాణించానేమో?! ఇప్పుడిక్కడ ఆగిపోయి తిరిగ్గా వెనుదిగిరి పయనమవలేను. కలిసి మొదలైన మన దారులు చీలిపోయే సమయమాసన్నమయ్యింది.

ప్రియతమా!... నిన్ను నీకిచ్చేస్తున్నాను. ఏమైనా చేసుకో. కానీ నన్ను నాకివ్వలేవు నువ్వు. ఎందుకంటే... నువ్వు నాకిచ్చిన అనుభూతుల్లో ఐక్యమైపోయాము నేను. ఇక నా భవిష్యత్తంతా నీ జ్ఞాపకాల్తోనే నిండి వుంటుంది. అది మధురమైనా, విషాధమైనా!

అనార్కలి ప్రేమకోసం జీవసమాధి అయ్యిందట! 'చిలిపితనాల చెలిమే మరచితివో, తల్లిదండ్రుల మాటే దాట వెరచితివో, ..' అంటూ ప్రేమ కోసమే మరణించిందట పార్వతి!!

కానీ నాకు మాత్రం ప్రేమ వైఫల్యంలో మరణించాలన్పించటం లేదు చిత్రంగా! నిన్నే ప్రేమించాలనిపిస్తోంది... ఇంకా,

ఇంకా ప్రేమించాలనిపిస్తోంది! నువ్వు నన్ను ప్రేమించకపోయినా నేన్నిన్ను ప్రేమిస్తూనే వుంటాను మిత్రమా! నీ నిరాకరణతో ముగిసిపోతే... అది ప్రేమెలా అవుతుంది? ఈ బ్రతుకుబాటలో నీ జ్ఞాపకాల్తో నా ప్రేమను బ్రతికించుకుంటాను.

భావాల్ని అతనికి చేరవేయలేని ఆమె కళ్ళు కన్నీటి సెలయేళ్ళవుతున్నాయి.

బ్యాగు, సూట్‌కేసు పట్టుకుని వెనుదిరిగి మరోసారి ఇంటి వంక చూసింది పల్లవి. ఏడాది క్రితం... ఎన్నో ఆశలతో తానపురూపంగా అడుగుపెట్టిన కోవెల! ఇప్పుడు తానెళ్ళిపోతుంది. ఈ ఎడబాటు ఎన్నాళ్ళో ... ఎన్నేళ్ళో... బహుశా శాశ్వతంగానేమో!!

గుండె బరువెక్కిందామెకు.


''బస్సు దాకా నేనూ వస్తాను తల్లీ'' చెప్పులేసుకుంటూ బయలుదేరబోయారు పరంధామయ్యగారు.

''వద్దు తాతయ్యా! బ్రతుకుబాటలో ఒంటరిగా పయనించవలసిదాన్ని. అది ఇక్కడినుండే మొదలు కానివ్వండి''. చెమ్మగిల్లిన కళ్ళను రెప్పలమాటున దాచుకుంటూ నానమ్మ, తాతయ్యల పాదాలకు నమస్కరించింది పల్లవి.

ప్రేమవైఫల్యం బ్రతుకు ఓటమికి కారణం కాకూడదన్న ఆత్మస్థైర్యంతో ఎమ్మే హిస్టరీలో సీటు సంపాదించి... జీవితమంటే కేవలం వర్తమానం, భవిష్యత్తు మాత్రమే కాదనీ, చరిత్రను తెలుసుకుని ఆ పునాదుల పై పయనిస్తూ — ప్రపంచదేశాలచే గుర్తించబడి కీర్తించబడుతోన్న భారతీయ సంస్కృతిని గౌరవించి కాపాడుకోవలసిన బాధ్యత తమ భుజస్కందాలపై మోపబడిందన్న నిజాన్ని నేటితరం గ్రహించేలా చేయటమనే ఆశయాన్ని తన గమ్యంగా మలచుకుని వెళ్ళిపోతున్న పల్లవి వంక విచారవదనాలతో చూస్తూండిపోయారా వృద్ధ దంపతులు.

పొలం గట్టున నడుస్తూ తల ప్రక్కకు త్రిప్పి చూసింది పల్లవి. చెట్టు

## దేవుడి అదృష్టం



కటక్‌కు 200 కిలోమీటర్ల దూరంలో భద్రక్ జిల్లాలో 'అఖండల్‌మణి' అనే ఓ దేవుడి గుడి ఉంది! ఆ దేవుడికి కొబ్బరికాయ పంపించాలంటే... మనం అంతదూరం వెళ్ళనవసరంలేదట! ఆ చుట్టుపక్కల ఏ ఊరి నుంచి అయినా, ఎవరయినా కొబ్బరికాయ పంపాలనుకొంటే రోడ్డు మీద ఓ చిన్న కాగితం పైన దేవుని పేరురాసి కొబ్బరికాయతోపాటు పెడ్తే... ఆ దోవనవెళ్ళే ఏ వాహనం డ్రైవరయినా ఆగి దానిని తీసికొని 'అఖండల్‌మణి' దేవుడికి సమర్పించుకుంటారట! అలా రోజూ కటక్ నుంచి కూడా భక్తులు కొబ్బరికాయలు పంపుతారు! కటక్‌లోని ఎస్.సి.బి. మెడికల్ ఆసుపత్రిలోని నర్సులూ... రోగులూ... ఈ దేవుడికి దండం పెట్టకుండా ఏ పని చేయరట!

– జూపిటర్

క్రిందమున్న మలకమంచం ఖాళీగా కనిపించి ంది, తన మనసులా! ఈరోజు తానెళ్ళిపోతో ందని తెలుసు. అయినా చివరి వీడ్కోలు చెప్పటానికన్నా రాలేదంటే...

వృత్తిలో అభ్యుదయాన్ని చూపించిన నువ్వు వ్యక్తిగత విషయంలో మాత్రం అభ్యుదయభావాల్ని ఎందుకలవరచు కోలేక పోతున్నావో నాకర్థం కావటంలేదు చరణ్! ఇన్నివేల మందిని ఒకే తాటిపై నడిపించగలి గిన నీవు ఒక్క నీ తల్లి ఆలోచనల్లో మాత్రం మార్పెందుకు తీసుకురాలేకపోతున్నావు?

యశోద ప్రేమలోనే కాదు, రాధ ప్రేమలోనూ ఔన్నత్యం దాగివుందన్న నిజా న్ని ఏనాటికైనా గుర్తిస్తావా నువ్వు? ఆ నిజాన్ని నువ్వు గుర్తించేనాటికి జీవితం చేజారిపోతుందేమో బహుశా!

అయినా నీ పిచ్చిగానీ చరణ్! ప్రేమం టే ఏమిటి?... నేన్నిన్ను ప్రేమించటం మాత్రమే కాదు... మాతృత్వపు తపోదీక్ష లో తొమ్మిదినెలలు గర్భంలో మోసి కని పెంచి పాలికేళ్ళ పసిపిల్లాడిలా నువ్వు నాకు పరిచయమయ్యే అపురూప కానుకను నాకం దించిన నీకన్నతల్లిని ప్రేమించటం... నీ ఉచ్ఛ్వాస నిశ్వాసాలతో పునీతమవుతోన్న ఈ గాలిని ప్రేమించటం... నీ పాదముద్ర ల్ని అపురూపంగా తనలో ఇముడ్చుకుంటో న్న ఈ పుడమితల్లిని ప్రేమించటం... నీ ఉనికిని పదిలపరచుకుంటోన్న ఈ భారతావ నిని ప్రేమించటం... నువ్వున్న ఈ లోకాన్ని ప్రేమించటం...!!

అందుకే, ఆర్ద్రతకర్థం తెలిసిన నువ్వే నన్ను తృణీకరిస్తే గాయపడ్డ హృదయంతో అడుగుపెడుతున్నాను ఈ విశాల ప్రపంచం లోనికి. వీడ్కోలు మరి మిత్రమా?!

బస్సు హారన్‌తో ఉలిక్కిపడి చూసింది.

వెనుదిరిగి మరోసారి దారివెంట దృష్టి సారించింది. చరణ్ రాని నిరాశ గునపమై గుండెల్లో దిగబడుతోంటే... బస్సెక్కి ఖాళీ గా వున్న మొదటి సీట్లో నిస్త్రాణగా కళ్ళు మూసుకుని కూర్చుండిపోయింది పల్లవి.

ప్రక్కసీటులోని రేడియో నుండి లీలగా వినిపిస్తోంది బాలమురళీకృష్ణ గొంతు ఆర్ద్రం గా...

'మౌనమె నీ భాష ఓ మూగ మనసా! తలపులు ఎన్నెన్నో కలలుగ కంటావు, కల్లలు కాగానె కన్నీరవుతావు!!'

బయలుదేరిన మరుక్షణానికే సడన్ బ్రేకుతో ఆగింది బస్సు. కళ్ళు తెరిచి చూసింది పల్లవి. నీటి పొరలు క్రమ్ముకున్న కళ్ళు — బస్సు కెదురుగా, ఆపమంటూ రెండు చేతులూ పైకెత్తి నించున్న మగ ఆకారాన్ని పోల్చుకోలేక సతమతమవుతున్నా యి.

బస్సు డోర్ తెరుచుకుని వచ్చిన అతను లోపలికడుగుపెడుతుంటే, గట్టిగా కళ్ళు మూసుకుందామె, ఒక నిజాన్ని భరించలేన ట్టుగా! అది ఆనందమైనా... విషాదమైనా...

